క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో పోలేరమ్మకు పొంగళ్లు



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, నాయకులు

పామూరు: మండలంలోని ఇనిమెర్ల గ్రామ దేవత పోలేరమ్మ తిరునాళ్ల, పొంగళ్లు కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. పూజల్లో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య పలువురు నాయకులు పాల్గొన్నారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, సర్పంచ్ సిద్ధమూర్తి లక్ష్మీనారాయణరెడ్డి, బొమ్మన శ్రీనివాసులు, గుర్రం వెంకటేశ్వర్లు, పుట్లూరి యోగీశ్వరరెడ్డి పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



నాడు-నేడు పనులను పరిశీలిస్తున్న సర్పంచ్, ఎంఈఓ

వెలిగండ్ల: నాడు-నేడు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సర్పంచ్ టి.సురేష్ బాబు, ఎంఈఓ దాసుప్రసాద్ అన్నారు. స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో 2వ విడత నాడు-నేడు పథకం కింద మంజూరైన తరగతి గదుల నిర్మాణాన్ని సర్పంచ్, ఎంఈఓలు బుధవారం పరిశీలించారు. హెచ్‌ఎం విజయభాస్కర్‌రెడ్డి, పీఎంసీ చైర్మెన్ ఆకుల రవికుమార్ పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

హనుమంతునిపాడు: మండల పరిధి వేముల పాడులో సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా బుధవారం ఐదోవ రోజు వసంతోత్సవం వైభవంగా నిర్వహించారు. అర్చకుల వేదమంత్రాల నడుమ స్వామి రథం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

జామాయిల్ తోట దగ్ధం

- రైతులకు రూ.1.50 లక్షల నష్టం



మంటలు ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

టంగుటూరు: ప్రమాదవశాత్తు జామాయిల్ తోట దగ్ధమైన సంఘటన మండలంలోని జమ్ములపాలెంలో బుధవారం చోటుచేసుకుంది. అగ్నిమాపక అధికారి రమణారెడ్డి కథనం మేరకు.. ఆకతాయిలు సిగరెట్ తాగి ఆర్పకుండా పడేయడంతో మలినేని శేఖర్, పులివర్తి వీరయ్య, పి.సురేష్, పి.లక్ష్మీనారాయణ, గూడూరి శేషయ్యకు చెందిన 2.5 ఎకరాల జామాయిల్ తోట దగ్ధమైంది. స్థానికుల సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు అదుపు చేశారు. అప్పటికే రూ.1.50 లక్షల మేర నష్టం వాటిల్లింది.

రీసర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం



భూ సర్వేపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

సింగరాయకొండ: భూముల రీసర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ల్యాండ్ డిప్యూటీ తహసీల్దార్ కె.సుజాత పేర్కొన్నారు. మండలంలోని శానంపూడి గ్రామ సచివాలయం వద్ద బుధవారం భూ రీసర్వేపై అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచ్ బల్లెకూర బ్రహ్మయ్య, వీఆర్‌ఓ పి.రామకృష్ణ, సర్వేయర్లు ఆనంద్, మంజుల, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ పాల్గొన్నారు.

ఇళ్ల ముంగిటకే సంక్షేమ ఫలాలు

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్

పామూరు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఇళ్ల ముంగిటకే సంక్షేమ ఫలాలు వచ్చి చేరుతున్నాయని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. మండలంలోని ఇనిమెర్ల సచివాలయ పరిధిలోని ఇనిమెర్ల, ఎస్సీకాలనీల్లో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచ్‌తో కలిసి ఇంటింటికీ వెళ్లి వారికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అందిన సంక్షేమ పథకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాలుగేళ్లలో ప్రభుత్వం నుంచి లబ్ధిదారునికి వచ్చిన మొత్తం పథకాల వివరాలతో కూడిన బుక్‌లెట్‌ను వారికి అందజేశారు. మండలంలో ఇప్పటివరకు సుమారు 2500 మంది కిపైగా పేదలకు నివేశనాస్థల పట్టాలు ఇచ్చామన్నారు. నిర్మాణాలు త్వరగా పూర్తి చేస్తే బిల్లులు వెంటనే ఇస్తున్నామన్నారు. గ్రామానికి చెందిన ఉండేల వంశీ తమకు వైఎస్సాఆర్ రైతుభరోసా నిలిచిపోయిందని, అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేదని వాపోయాడు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సచివాయ సిబ్బంది, వీఏఏను పిలిచి సమస్యను గుర్తించి తక్షణం వైఎస్సాఆర్ రైతుభరోసా వచ్చేలా చూడాలని ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్‌వైర్లు ప్రమాదంగా ఉన్నాయని గ్రామానికి చెందిన నారాయణ, రామసుబ్బయ్యలు తెలపగా తక్షణం మరమ్మత్తులు చేయించాలని విద్యుత్ శాఖాధికారులకు సూచించారు.

ప్రతి పేద గడపకూ సంక్షేమ పథకం

పార్టీ, కులం, మత బేధాలు లేకుండా అర్హతే ప్రామాణికంగా ప్రతి పేద గడపకూ సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే బుర్రా అన్నారు. వైఎస్సార్ అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన, విదేశీవిద్యా పథకాలతో పేదల విద్యకు బాసటగా నిలిచిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ మన్నారు. ఎస్సార్‌ఆసరా, ఈబీసీనేస్తం, వైఎస్సాఆర్‌చేయూత, సున్నావడ్డీ పథకాలతో మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం ఎంతో తోడ్పాటునందిస్తోందని లబ్ధిదారులకు వివరించారు.ఎంపీపీ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, కోఆప్షన్ షేక్.నాయబ్‌రసూల్, సర్పంచ్ సిద్ధమూర్తి లక్ష్మీ నారాయణరెడ్డి, బొమ్మన శ్రీనివాసులు, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, మునగల రామసుబ్బారెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, దుగ్గిరెడ్డి సీతారామిరెడ్డి, గాజులపల్లి క్రిష్టారెడ్డి, జి. వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి



రికార్డులు పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

హనుమంతునిపాడు: భూముల రీ సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ కె .శ్రీనివాసులు అన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయం బుధవారం ఆయన తనిఖీ చేశారు. తొలుత భూముల రీ సర్వే గురించి అడిగి తెలుసుకున్నారు. 27 రెవెన్యూ గ్రామాల్లో ఎన్ని రెన్యూలలో రీ సర్వే పూర్తి చేశారు, ఇంకెన్ని గ్రామాల్లో చేయాలో అడిగి తెలుసుకున్నారు. రీసర్వే జరుగుతున్న గ్రామాలు నల్లగండ్ల, కిష్టంపల్లి, నీలకంఠాపురం, ముప్పాళ్లపాడు గ్రామాల రికార్డులు పరిశీలించారు. మీసేవ అర్జీలు, స్పందన, భూముల ఆన్‌లైన్, పట్టాదార్ పాస్‌పుస్తకాలు, ప్రజల నుంచి వచ్చిన అర్జీలు పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని తహసీల్దార్ హరిబాబుకు సూచించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ లావణ్య, సర్వేయర్ రమణయ్య, వీఆర్వోలున్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత అవసరం



టంగుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది

టంగుటూరు: అగ్ని ప్రమాదాలు సంభవించకుండా అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక శాఖ అధికారి రమణారెడ్డి సూచించారు. ఈ మేరకు టంగుటూరులోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో బుధవారం అవగాహన కల్పించారు. ఆపరేషన్ థియేటర్‌లో సిలిండర్ల కారణంగా చోటుచేసుకునే ప్రమాదాలను ఎలా నివారించాలో మాక్ డ్రిల్ రూపంలో వివరించారు. ప్రథమ చికిత్స పద్ధతులను తెలియజేశారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణపై దృష్టి

- చోరీ కేసుల్లో ప్రాపర్టీ రికవరీ శాతం పెంచాలి
- ఎస్పీ మలికా గర్గ్ ఆదేశం
- టంగుటూరు పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న ఎస్పీ మలికా గర్గ్

టంగుటూరు: రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ మలికా గర్గ్ ఆదేశించారు. బుధవారం వార్షిక తనిఖీల్లో భాగంగా సింగరాయకొండ సర్కిల్ పరిధిలోని టంగుటూరు పోలీసు స్టేషనను ఎస్పీ పరిశీలించారు. ముందుగా స్టేషన్ ఆవరణను, పోలీసు క్వార్టర్స్, గదులను పరిశీలించారు. రికార్డులు, రిజిస్టర్లతోపాటు వివిధ కేసుల్లో సీజ్ చేసిన వస్తువులు, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పెండింగ్ కేసులు, గ్రేవ్ కేసుల్లో దర్యాప్తు తీరుతెన్నులు, పురోగతిపై ఆరా తీశారు. కేసుల ఛేదింపునకు దోహదపడే దర్యాప్తు విధానాలపై దిశానిర్దేశం చేశారు. శాంతి భద్రతలు, అసాంఘిక కార్యకలాపాలు, తరచూ జరిగే నేరాలపై అధికారులను ప్రశ్నించారు. దొంగతనాలు, మహిళలు, చిన్న పిల్లలపై జరిగే నేరాలు కట్టడి, అక్రమ ఇసుక, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ రోడ్డు ప్రమాదాలపై నివారణపై దృష్టి పెంచాలన్నారు.

అనుమానితుల వివరాలు సేకరించండి

మహిళా పోలీసులతో ప్రత్యేకంగా సమావేశమైన ఎస్పీ.. గ్రామాల్లో అనుమానిత, కొత్త వ్యక్తుల వివరాలు సేకరించాలని, ప్రైవేటు సీసీటీవీ కెమెరాల పనితీరును పరిశీలించాలని ఆదేశించారు. నంబర్ ప్లేట్ లేని వాహనాలు, పోలీసు నంబరు లేని ఆటోలను గుర్తించాలని సూచించారు. ప్రజలకు సైబర్ మోసాలు, దిశ యాప్‌పై అవగాహన కల్పించాలన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్పీ

చలివేంద్రం ప్రారంభం

ఎస్పీ బాటసారులు, ప్రయాణికులు, ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారుల దాహార్తిని తీర్చే ఉద్దేశంతో పోలీసు శాఖ ఆధ్వర్యంలో స్థానిక పోలీసు స్టేషన్లో ఎదురుగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించి మజ్జిగ, మంచి నీరు అందించారు. వేసవి దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా పోలీసుల ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ట్రైనీ ఎస్పీ అంకితా సురాన, ఒంగోలు డీఎస్పీ యు.నాగరాజు, సింగరాయకొండ సీఐ దాచేపల్లి రంగనాథ్, ఐటీ కోర్ ఎస్సై అజయ్ కుమార్, టంగుటూరు ఎస్సై ఖాదర్‌బాషా, జరుగుమల్లి ఎస్సై వెంకటేశ్వరరావు, సింగరాయకొండ ఎస్సై ఫాతిమా, ఎస్పీ సీసీ నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

మార్కెట్‌కు అనుగుణంగా పొగాకు గ్రేడింగ్ చేయాలి



టంగుటూరులో వేలాన్ని పర్యవేక్షిస్తున్న శ్రీనివాసరావు

టంగుటూరు: మార్కెట్‌కు అనుగుణంగా పొగాకు గ్రేడింగ్ చేసి బేళ్లను వేలానికి తీసుకురావాలని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు రైతులకు సూచించారు. కె.ఉప్పలపాడు గ్రామానికి రైతులు 883 బేళ్లను వేలానికి ఉంచగా 843 కొనుగోలయ్యాయి. గరిష్ట ధర రూ.200, కనిష్ట ధర రూ.160, సరాసరి ధర రూ.192.71 పలికింది.

కొండపిలో 886 బేళ్లు కొనుగోలు

కొండపి: స్థానిక పొగాకు వేలం కేంద్రానికి అక్కచెరువు పాలెం, గోగినేనివారిపాలెం, పైడిపాడు గ్రామాల పొగాకు రైతులు 955 బేళ్లు తీసుకురాగా 886 కొనుగోలయ్యాయి. అత్యధిక ధర రూ.200, అత్యల్ప ధర రూ.150, సరాసరి ధర రూ.195.52 పలికిందని వేలం నిర్వహణాధికారి ఎస్.రామారావు తెలిపారు.

లక్ష్యం మేరకు ఆధార్ నమోదు చేయండి



తూమాడులో ఆధార్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ

జరుగుమల్లి(సింగరాయకొండ): ఆధార్ కార్డులు లేని వారిని గుర్తించి వెంటనే నమోదు చేయాలని ఎంపీడీఓ పి.రామకృష్ణ సూచించారు. జరుగుమల్లి మండలంలోని తూమాడు, పాలేటిపాడు గ్రామ సచివాలయాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. తూమాడులో ఆధార్ కేంద్రాన్ని పరిశీలించి, లక్ష్యం ప్రకారం 50 మందికి తగ్గకుండా ఆధార్ నమోదు చేయాలని సూచించారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. పాలేటిపాడు సచివాలయంలో రికార్డులు తనిఖీ చేశారు.

పేదల అభ్యున్నతే లక్ష్యంగా పాలన



పామూరులో లబ్ధిదారురాలికి బుక్‌లెట్ అందజేస్తున్న నాయకులు



పీసీపల్లిలో స్టిక్కర్లను అంటిస్తున్న నాయకులు



సీతారాంపురంలో సంక్షేమ పథకాల జాబితా అందజేస్తున్న నేతలు

పామూరు: రాష్ట్రంలోని పేదల సంక్షేమం, అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన అందిస్తున్నారని సచివాలయ మండల కన్వీనర్ షేక్.ఖాదర్‌బాషా, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల వెంకట సాయికిరణ్‌లు అన్నారు. పామూరు 2వ సచివాలయం పరిధిలో బుధవారం జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. పిడుగు శ్రీనివాసులు, నీరకట్టు నాయబ్‌రసూల్, ఓగూరి ఏడుకొండలు, సచివాలయ కన్వీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

పీసీపల్లి: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని చింతగుంపల్లిలో ఎంపీటీసీ భూమిరెడ్డి కొండారెడ్డి, పెదయిర్లపాడులో బొడ్డుబోయిన వెంకటేశ్వర్లు, గుంటుపల్లిలో పర్చూరి రమేష్, పీసీపల్లిలో బొర్రారెడ్డి, మారెళ్లలో పరిమి వెంకట్రావ్, మారెళ్లలో శ్రీను, నేరేడుపల్లిలో మోహన్ రెడ్డి, అలవలపాడు లో చెరుకూరి సతీష్, గుదేవారిపాలెంలో బాలయ్యల ఆధ్వర్యంలో పర్యటించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి, మేకల మాల్యాద్రి, వెంగలరావు, పిల్లి అంజిరెడ్డి, ఓకేరెడ్డి, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: ఇంటింటా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలేనని మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డిలన్నారు. బుధవారం కొండారెడ్డిపల్లి, కోటతిప్పల, లింగారెడ్డిపల్లి, సీతారాంపురం గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. మండల రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, గహ సారథుల మండల కన్వీనర్ మద్ది తిరుపతయ్య, సచివాలయ కన్వీనర్లు రాఘవరెడ్డి, తిరుపతయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షుడు మల్లెబోయిన గంగరాజు పాల్గొన్నారు.

సంక్షేమ సారథిని ఆశీర్వదించండి

టంగుటూరు: ప్రజారంజక పాలనను అందిస్తున్న సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు, మండల జేసీఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు కోరారు. మండలంలోని కందులూరు గ్రామంలో జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచి పసుమర్తి ఈశ్వరమ్మ , నాయకులు ఉప్పలపాటి రామరాజు, మన్నం వెంకయ్య, ఉప్పలపాటి సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

కొండపి: కొండపి ఎస్సీ కాలనీలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. కార్యక్రమంలో గృహసారథులు యనమద్ది వెంకటేశ్వర్లు, హరిప్రసాద్, శిరీష, సచివాలయ కన్వీనర్ మేడిద ఈశ్వరమ్మ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మర్రిపూడి: మండలంలోని కాకర్ల, మర్రిపూడిలో బుధవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ పూనూరి సంజీవరెడ్డి, గ్రామ కన్వీనర్ మొల్లల రామిరెడ్డి, వెంగల్‌రెడ్డి, సూరే రాఘవరెడ్డి, ఎస్‌కే శిలార్, కోండ్రు ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

పొన్నలూరు: మండలంలోని కె.అగ్రహారం, బోగసంపాడు గ్రామాల్లో బుధవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచులు ఎస్‌కే చిన్నమస్తాన్, బడుగు సత్యకుమార్, వంగపాటి రామకృష్ణ, ఎస్‌కే రసూల్, దరిమడుగు కొండలరావు, ముళ్లమూరి కాంతారావు పాల్గొన్నారు.



కందులూరులో ప్రచారం చేస్తున్న చింతపల్లి హరిబాబు



కొండపిలో సీఎం చిత్రపటం చూపుతూ సంతోషం వ్యక్తం చేస్తున్న ఎస్సీ కాలనీవాసులు



మర్రిపూడిలో సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న సంజీవరెడ్డి



కె.అగ్రహారంలో గృహ సారథులకు కిట్లు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

జగనన్న పాల వెల్లువతో రైతులకు అదనపు ఆదాయం



పశువైద్యశాలలో మాట్లాడుతున్న జేడీ బేబిరాణి

జరుగుమల్లి(సింగరాయకొండ): జగనన్న పాల వెల్లువ కార్యక్రమంలో భాగంగా అమూల్ కేంద్రాలకు పాలు పోస్తున్న రైతులకు అదనపు ఆదాయం సమకూరుతోందని పశుసంవర్ధక శాఖ జేడీ బేబిరాణి పేర్కొన్నారు. జరుగుమల్లి మండలంలోని జరుగుమల్లి, వావిలేటిపాడు గ్రామ పంచాయతీలోని ఆర్బీకేల్లో నిర్వహిస్తున్న అమూల్ పాల కేంద్రాలను ఆమె బుధవారం తనిఖీ చేశారు. జరుగుమల్లి పాల కేంద్రంలోని మిషన్లు పనిచేయకపోవటంతో పాలసేకరణ నిలిచిపోయిందని ఆమె దృష్టికి తీసుకురాగా వెంటనే మరమ్మతులు చేయించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా పశువులకు సీజనల్ వ్యాధులు రాకుండా ఏయే టీకాలు వేయాలో పశుపోషకులకు సూచించారు. పశువైద్యురాలు డాక్టర్ ఎం.అరుణ, సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన జీవనానికి ప్రభుత్వం కృషి



సర్వే నిర్వహిస్తున్న డాక్టర్ అనూష

కొండపి: ప్రజల మెరుగైన జీవన విధానం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని పెట్లూరు పీహెచ్‌సీ వైద్యాధికారిణి పి.అనూష గ్రామస్తులకు వివరించారు. పోషకాహార కుటుంబ సర్వే కార్యక్రమంలో భాగంగా డాక్టర్ పి.అనూష బుధవారం పెట్లూరు గ్రామంలో పర్యటించారు. గ్రామంలో 10 కుటుంబాలను కలిసి కుటుంబ సభ్యుల ఆహారపు అలవాట్ల వివరాలు సేకరించారు. ఏప్రిల్ 18 నుంచి మే ఒకటో తేదీ వరకు సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీహెచ్‌ఓ కృష్ణంరాజు, కోటపాటి లక్ష్మీనరసింహం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

పామూరు: మండలంలోని ఇనిమెర్ల సచివాలయ పరిధిలోని గ్రామాల్లో ఎమ్మెల్యే, బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వి.శ్రీనివాసులు తెలిపారు.





ఇఫ్తార్ విందులో భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్, ఇఫ్తార్ విందుకు హాజరైన ముస్లింలు

క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో పోలేరమ్మకు పొంగళ్లు



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, నాయకులు

పామూరు: మండలంలోని ఇనిమెర్ల గ్రామ దేవత పోలేరమ్మ తిరునాళ్ల, పొంగళ్లు కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. పూజల్లో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య పలువురు నాయకులు పాల్గొన్నారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, సర్పంచ్ సిద్ధమూర్తి లక్ష్మీనారాయణరెడ్డి, బొమ్మన శ్రీనివాసులు, గుర్రం వెంకటేశ్వర్లు, పుట్లూరి యోగీశ్వరరెడ్డి పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



నాడు-నేడు పనులను పరిశీలిస్తున్న సర్పంచ్, ఎంఈఓ

వెలిగండ్ల: నాడు-నేడు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సర్పంచ్ టి.సురేష్ బాబు, ఎంఈఓ దాసుప్రసాద్ అన్నారు. స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో 2వ విడత నాడు-నేడు పథకం కింద మంజూరైన తరగతి గదుల నిర్మాణాన్ని సర్పంచ్, ఎంఈఓలు బుధవారం పరిశీలించారు. హెచ్‌ఎం విజయభాస్కర్‌రెడ్డి, పీఎంసీ చైర్మెన్ ఆకుల రవికుమార్ పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

హనుమంతునిపాడు: మండల పరిధి వేములపాడులో సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా బుధవారం ఐదోవ రోజు వసంతోత్సవం వైభవంగా నిర్వహించారు. అర్చకుల వేదమంత్రాల నడుమ స్వామి రథం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

జామాయిల్ తోట దగ్ధం

● రైతులకు రూ.1.50 లక్షల నష్టం



మంటలు ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

టంగుటూరు: ప్రమాదవశాత్తు జామాయిల్ తోట దగ్ధమైన సంఘటన మండలంలోని జమ్ములపాలెంలో బుధవారం చోటుచేసుకుంది. అగ్నిమాపక అధికారి రమణారెడ్డి కథనం మేరకు.. ఆకతాయిలు సిగరెట్ తాగి ఆర్పకుండా పడేయడంతో మలినేని శేఖర్, పులివర్తి వీరయ్య, పి.సురేష్, పి.లక్ష్మీనారాయణ, గూడూరి శేషయ్యకు చెందిన 2.5 ఎకరాల జామాయిల్ తోట దగ్ధమైంది. స్థానికుల సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు అదుపు చేశారు. అప్పటికే రూ.1.50 లక్షల మేర నష్టం వాటిల్లింది.

రీసర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం



భూ సర్వేపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

సింగరాయకొండ: భూముల రీసర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ల్యాండ్ డిప్యూటీ తహసీల్దార్ కె.సుజాత పేర్కొన్నారు. మండలంలోని శానంపూడి గ్రామ సచివాలయం వద్ద బుధవారం భూ రీసర్వేపై అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచ్ బల్లికూర బ్రహ్మయ్య, వీఆర్‌ఓ పి.రామకృష్ణ, సర్వేయర్లు ఆనంద్, మంజుల, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ పాల్గొన్నారు.

ఇళ్ల ముంగిటకే సంక్షేమ ఫలాలు

● ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్

పామూరు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఇళ్ల ముంగిటకే సంక్షేమ ఫలాలు వచ్చి చేరుతున్నాయని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. మండలంలోని ఇనిమెర్ల సచివాలయ పరిధిలోని ఇనిమెర్ల, ఎస్సీకాలనీల్లో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచ్‌తో కలిసి ఇంటింటికీ వెళ్లి వారికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అందిన సంక్షేమ పథకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాలుగేళ్లలో ప్రభుత్వం నుంచి లబ్ధిదారునికి వచ్చిన మొత్తం పథకాల వివరాలతో కూడిన బుక్‌లెట్‌ను వారికి అందజేశారు. మండలంలో ఇప్పటివరకు సుమారు 2500 మందికిపైగా పేదలకు నివేశనాస్థల పట్టాలు ఇచ్చామన్నారు. నిర్మాణాలు త్వరగా పూర్తి చేస్తే బిల్లులు వెంటనే ఇస్తున్నామన్నారు. గ్రామానికి చెందిన ఉండేల వంశీ తమకు వైఎస్సాఆర్ రైతుభరోసా నిలిచిపోయిందని, అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేదని వాపోయాడు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సచివాయ సిబ్బంది, వీఏఏను పిలిచి సమస్యను గుర్తించి తక్షణం వైఎస్సాఆర్ రైతుభరోసా వచ్చేలా చూడాలని ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్‌వైర్లు ప్రమాదంగా ఉన్నాయని గ్రామానికి చెందిన నారాయణ, రామసుబ్బయ్యలు తెలపగా తక్షణం మరమ్మత్తులు చేయించాలని విద్యుత్ శాఖాధికారులకు సూచించారు.

ప్రతి పేద గడపకూ సంక్షేమ పథకం

పార్టీ, కులం, మత బేధాలు లేకుండా అర్హతే ప్రామాణికంగా ప్రతి పేద గడపకూ సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే బుర్రా అన్నారు. వైఎస్సార్ అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన, విదేశీవిద్యా పథకాలతో పేదల విద్యకు బాసటగా నిలిచిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ మన్నారు. ఎస్సార్‌ఆసరా, ఈబీసీనేస్తం, వైఎస్సాఆర్‌చేయూత, సున్నావడ్డీ పథకాలతో మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం ఎంతో తోడ్పాటునందిస్తోందని లబ్ధిదారులకు వివరించారు.ఎంపీపీ గంగసాని లక్ష్మీ, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, కోఆప్షన్ షేక్.నాయబ్‌రసూల్, సర్పంచ్ సిద్ధమూర్తి లక్ష్మీ నారాయణరెడ్డి, బొమ్మన శ్రీనివాసులు, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, మునగల రామసుబ్బారెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, దుగ్గిరెడ్డి సీతారామిరెడ్డి, గాజులపల్లి క్రిష్టారెడ్డి, జి. వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి



రికార్డులు పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

హనుమంతునిపాడు: భూముల రీ సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ కె .శ్రీనివాసులు అన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయం బుధవారం ఆయన తనిఖీ చేశారు. తొలుత భూముల రీ సర్వే గురించి అడిగి తెలుసుకున్నారు. 27 రెవెన్యూ గ్రామాల్లో ఎన్ని రెన్యూలలో రీ సర్వే పూర్తి చేశారు, ఇంకెన్ని గ్రామాల్లో చేయాలో అడిగి తెలుసుకున్నారు. రీసర్వే జరుగుతున్న గ్రామాలు నల్లగండ్ల, కిష్టంపల్లి, నీలకంఠాపురం, ముప్పాళ్లపాడు గ్రామాల రికార్డులు పరిశీలించారు. మీసేవ అర్జీలు, స్పందన, భూముల ఆన్‌లైన్, పట్టాదార్ పాస్‌పుస్తకాలు, ప్రజల నుంచి వచ్చిన అర్జీలు పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని తహసీల్దార్ హరిబాబుకు సూచించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ లావణ్య, సర్వేయర్ రమణయ్య, వీఆర్వోలున్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత అవసరం



టంగుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది

టంగుటూరు: అగ్ని ప్రమాదాలు సంభవించకుండా అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక శాఖ అధికారి రమణారెడ్డి సూచించారు. ఈ మేరకు టంగుటూరులోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో బుధవారం అవగాహన కల్పించారు. ఆపరేషన్ థియేటర్‌లో సిలిండర్ల కారణంగా చోటుచేసుకునే ప్రమాదాలను ఎలా నివారించాలో మాక్ డ్రిల్ రూపంలో వివరించారు. ప్రథమ చికిత్స పద్ధతులను తెలియజేశారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణపై దృష్టి

● చోరీ కేసుల్లో ప్రాపర్టీ రికవరీ శాతం పెంచాలి
● ఎస్పీ మలికా గర్గ్ ఆదేశం
● టంగుటూరు పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న ఎస్పీ మలికా గర్గ్

టంగుటూరు: రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ మలికా గర్గ్ ఆదేశించారు. బుధవారం వార్షిక తనిఖీల్లో భాగంగా సింగరాయకొండ సర్కిల్ పరిధిలోని టంగుటూరు పోలీసు స్టేషనను ఎస్పీ పరిశీలించారు. ముందుగా స్టేషన్ ఆవరణను, పోలీసు క్వార్టర్స్, గదులను పరిశీలించారు. రికార్డులు, రిజిస్టర్లతోపాటు వివిధ కేసుల్లో సీజ్ చేసిన వస్తువులు, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పెండింగ్ కేసులు, గ్రేవ్ కేసుల్లో దర్యాప్తు తీరుతెన్నులు, పురోగతిపై ఆరా తీశారు. కేసుల ఛేదింపునకు దోహదపడే దర్యాప్తు విధానాలపై దిశానిర్దేశం చేశారు. శాంతి భద్రతలు, అసాంఘిక కార్యకలాపాలు, తరచూ జరిగే నేరాలపై అధికారులను ప్రశ్నించారు. దొంగతనాలు, మహిళలు, చిన్న పిల్లలపై జరిగే నేరాలు కట్టడి, అక్రమ ఇసుక, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ రోడ్డు ప్రమాదాలపై నివారణపై దృష్టి పెంచాలన్నారు.

అనుమానితుల వివరాలు సేకరించండి

మహిళా పోలీసులతో ప్రత్యేకంగా సమావేశమైన ఎస్పీ.. గ్రామాల్లో అనుమానిత, కొత్త వ్యక్తుల వివరాలు సేకరించాలని, ప్రైవేటు సీసీటీవీ కెమెరాల పనితీరును పరిశీలించాలని ఆదేశించారు. నంబర్ ప్లేట్ లేని వాహనాలు, పోలీసు నంబరు లేని ఆటోలను గుర్తించాలని సూచించారు. ప్రజలకు సైబర్ మోసాలు, దిశ యాప్‌పై అవగాహన కల్పించాలన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్పీ

చలివేంద్రం ప్రారంభం

ఎస్పీ బాటసారులు, ప్రయాణికులు, ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారుల దాహార్తిని తీర్చే ఉద్దేశంతో పోలీసు శాఖ ఆధ్వర్యంలో స్థానిక పోలీసు స్టేషన్లో ఎదురుగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించి మజ్జిగ, మంచి నీరు అందించారు. వేసవి దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా పోలీసుల ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ట్రైనీ ఎస్పీ అంకితా సురాన, ఒంగోలు డీఎస్పీ యు.నాగరాజు, సింగరాయకొండ సీఐ దాచేపల్లి రంగనాథ్, ఐటీ కోర్ ఎస్సై అజయ్ కుమార్, టంగుటూరు ఎస్సై ఖాదర్‌బాషా, జరుగుమల్లి ఎస్సై వెంకటేశ్వరరావు, సింగరాయకొండ ఎస్సై ఫాతిమా, ఎస్పీ సీసీ నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

మార్కెట్‌కు అనుగుణంగా పొగాకు గ్రేడింగ్ చేయాలి



టంగుటూరులో వేలాన్ని పర్యవేక్షిస్తున్న శ్రీనివాసరావు

టంగుటూరు: మార్కెట్‌కు అనుగుణంగా పొగాకు గ్రేడింగ్ చేసి బేళ్లను వేలానికి తీసుకురావాలని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు రైతులకు సూచించారు. కె.ఉప్పలపాడు గ్రామానికి రైతులు 883 బేళ్లను వేలానికి ఉంచగా 843 కొనుగోలయ్యాయి. గరిష్ట ధర రూ.200, కనిష్ట ధర రూ.160, సరాసరి ధర రూ.192.71 పలికింది.

కొండపిలో 886 బేళ్ల కొనుగోలు

కొండపి: స్థానిక పొగాకు వేలం కేంద్రానికి అక్కచెరువుపాలెం, గోగినేనివారిపాలెం, పైడిపాడు గ్రామాల పొగాకు రైతులు 955 బేళ్ల తీసుకురాగా 886 కొనుగోలయ్యాయి. అత్యధిక ధర రూ.200, అత్యల్ప ధర రూ.150, సరాసరి ధర రూ.195.52 పలికిందని వేలం నిర్వహణాధికారి ఎస్.రామారావు తెలిపారు.

లక్ష్యం మేరకు ఆధార్ నమోదు చేయండి



తూమాడులో ఆధార్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ

జరుగుమల్లి(సింగరాయకొండ): ఆధార్ కార్డులు లేని వారిని గుర్తించి వెంటనే నమోదు చేయాలని ఎంపీడీఓ పి.రామకృష్ణ సూచించారు. జరుగుమల్లి మండలంలోని తూమాడు, పాలేటిపాడు గ్రామ సచివాలయాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. తూమాడులో ఆధార్ కేంద్రాన్ని పరిశీలించి, లక్ష్యం ప్రకారం 50 మందికి తగ్గకుండా ఆధార్ నమోదు చేయాలని సూచించారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. పాలేటిపాడు సచివాలయంలో రికార్డులు తనిఖీ చేశారు.

పేదల అభ్యున్నతే లక్ష్యంగా పాలన



పామూరులో లబ్ధిదారురాలికి బుక్‌లెట్ అందజేస్తున్న నాయకులు



పీసీపల్లిలో స్టిక్కర్లను అంటిస్తున్న నాయకులు



సీతారాంపురంలో సంక్షేమ పథకాల జాబితా అందజేస్తున్న నేతలు

పామూరు: రాష్ట్రంలోని పేదల సంక్షేమం, అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన అందిస్తున్నారని సచివాలయ మండల కన్వీనర్ షేక్.ఖాదర్‌బాషా, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల వెంకట సాయికిరణ్‌లు అన్నారు. పామూరు 2వ సచివాలయం పరిధిలో బుధవారం జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. పిడుగు శ్రీనివాసులు, నీరకట్టు నాయబ్‌రసూల్, ఓగూరి ఏడుకొండలు, సచివాలయ కన్వీర్లు, గృహసారదులు పాల్గొన్నారు.

పీసీపల్లి: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని చింతగుంపల్లిలో ఎంపీటీసీ భూమిరెడ్డి కొండారెడ్డి, పెదయిర్లపాడులో బొడ్డుబోయిన వెంకటేశ్వర్లు, గుంటుపల్లిలో పర్చూరి రమేష్, పీసీపల్లిలో బొర్రారెడ్డి, మారెళ్లలో పరిమి వెంకట్రావ్, మారెళ్లలో శ్రీను, నేరేడుపల్లిలో మోహన్ రెడ్డి, అలవలపాడు లో చెరుకూరి సతీష్, గుదేవారిపాలెంలో బాలయ్యల ఆధ్వర్యంలో పర్యటించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి, మేకల మాల్యాద్రి, వెంగలరావు, పిల్లి అంజిరెడ్డి, ఓకేరెడ్డి, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: ఇంటింటా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలేనని మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డిలన్నారు. బుధవారం కొండారెడ్డిపల్లి, కోటతిప్పల, లింగారెడ్డిపల్లి, సీతారాంపురం గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. మండల రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, గ హ సారథుల మండల కన్వీనర్ మద్ది తిరుపతయ్య, సచివాలయ కన్వీనర్లు రాఘవరెడ్డి, తిరుపతయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షుడు మల్లెబోయిన గంగరాజు పాల్గొన్నారు.

సంక్షేమ సారథిని ఆశీర్వదించండి

టంగుటూరు: ప్రజారంజక పాలనను అందిస్తున్న సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు, మండల జేసీఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు కోరారు. మండలంలోని కందులూరు గ్రామంలో జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచి పసుమర్తి ఈశ్వరమ్మ , నాయకులు ఉప్పలపాటి రామరాజు, మన్నం వెంకయ్య, ఉప్పలపాటి సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

కొండపి: కొండపి ఎస్సీ కాలనీలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. కార్యక్రమంలో గృహసారథులు యనమద్ది వెంకటేశ్వర్లు, హరిప్రసాద్, శిరీష, సచివాలయ కన్వీనర్ మేడిద ఈశ్వరమ్మ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మర్రిపూడి: మండలంలోని కాకర్ల, మర్రిపూడిలో బుధవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ పూనూరి సంజీవరెడ్డి, గ్రామ కన్వీనర్ మొల్లల రామిరెడ్డి, వెంగల్‌రెడ్డి, సూరే రాఘవరెడ్డి, ఎస్‌కే శిలార్, కోండ్రు ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

పొన్నలూరు: మండలంలోని కె.అగ్రహారం, బోగనంపాడు గ్రామాల్లో బుధవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచులు ఎస్‌కే చిన్నమస్తాన్, బడుగు సత్యకుమార్, వంగపాటి రామకృష్ణ, ఎస్‌కే రసూల్, దరిమడుగు కొండలరావు, ముళ్లమూరి కాంతారావు పాల్గొన్నారు.



కందులూరులో ప్రచారం చేస్తున్న చింతపల్లి హరిబాబు



కొండపిలో సీఎం చిత్రపటం చూపుతూ సంతోషం వ్యక్తం చేస్తున్న ఎస్సీ కాలనీవాసులు



మర్రిపూడిలో సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న సంజీవరెడ్డి



కె.అగ్రహారంలో గృహ సారథులకు కిట్లు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

జగనన్న పాల వెల్లువతో రైతులకు అదనపు ఆదాయం



పశువైద్యశాలలో మాట్లాడుతున్న జేడీ బేబిరాణి

జరుగుమల్లి(సింగరాయకొండ): జగనన్న పాల వెల్లువ కార్యక్రమంలో భాగంగా అమూల్ కేంద్రాలకు పాలు పోస్తున్న రైతులకు అదనపు ఆదాయం సమకూరుతోందని పశుసంవర్థక శాఖ జేడీ బేబిరాణి పేర్కొన్నారు. జరుగుమల్లి మండలంలోని జరుగుమల్లి, వావిలేటిపాడు గ్రామ పంచాయతీలోని ఆర్బీకేల్లో నిర్వహిస్తున్న అమూల్ పాల కేంద్రాలను ఆమె బుధవారం తనిఖీ చేశారు. జరుగుమల్లి పాల కేంద్రంలోని మిషన్లు పనిచేయకపోవటంతో పాలసేకరణ నిలిచిపోయిందని ఆమె దృష్టికి తీసుకురాగా వెంటనే మరమ్మతులు చేయించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా పశువులకు సీజనల్ వ్యాధులు రాకుండా ఏయే టీకాలు వేయాలో పశుపోషకులకు సూచించారు. పశువైద్యురాలు డాక్టర్ ఎం.అరుణ, సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన జీవనానికి ప్రభుత్వం కృషి



సర్వే నిర్వహిస్తున్న డాక్టర్ అనూష

కొండపి: ప్రజల మెరుగైన జీవన విధానం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని పెట్లూరు పీహెచ్‌సీ వైద్యాధికారిణి పి.అనూష గ్రామస్తులకు వివరించారు. పోషకాహార కుటుంబ సర్వే కార్యక్రమంలో భాగంగా డాక్టర్ పి.అనూష బుధవారం పెట్లూరు గ్రామంలో పర్యటించారు. గ్రామంలో 10 కుటుంబాలను కలిసి కుటుంబ సభ్యుల ఆహారపు అలవాట్ల వివరాలు సేకరించారు. ఏప్రిల్ 18 నుంచి మే ఒకటో తేదీ వరకు సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీహెచ్‌ఓ కృష్ణంరాజు, కోటపాటి లక్ష్మీనరసింహం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

పామూరు: మండలంలోని ఇనిమెర్ల సచివాలయ పరిధిలోని గ్రామాల్లో ఎమ్మెల్యే, బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వి.శ్రీనివాసులు తెలిపారు.





ఇఫ్తార్ విందులో భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్, ఇఫ్తార్ విందుకు హాజరైన ముస్లింలు